## క్లుప్తంగా

### గ్రామాల అభివృద్ధే ధ్యేయం



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

సిద్దిపేటజోన్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు అన్నారు. పట్టణంలోని 4వ వార్డులో బీటీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆమె ప్రారంభించారు. మంత్రి హరీశ్‌రావు రాష్ట్రానికే ఆదర్శంగా సిద్దిపేట పట్టణాన్ని తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కవితసంపత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంపత్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పనులు వేగంగా పూర్తిచేయాలి

హుస్నాబాద్‌రూరల్: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. సోమవారం మీర్జాపూర్ గ్రామంలో సీసీరోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించడంతో నేడు గ్రామాల్లో వీధిరోడ్లు సీసీ రోడ్లుగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తరాల లత, తదితరులు పాల్గొన్నారు.

### సీసీరోడ్డు పనులకు భూమిపూజ

కొండపాక(గజ్వేల్): పరిసరాల పరిశుభ్రతలకు సీసీరోడ్లు దోహదపడుతాయని ఎంపీపీ ర్యాగల్ల సుగుణ అన్నారు. మండల పరిధిలోని రవీంద్రనగర్ గ్రామంలో రైతుబంధు సమితీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబ, రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్యలతో కలిసి సోమవారం సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసరి లింగారావు, ఉపసర్పంచ్ కొమురయ్య, నాయకులు మంద ఐలయ్య, కొండ్ర రవీందర్‌రావు, కోడెల రవి, మల్లేశం, రాజు కనకారావు, కనకయ్య, శ్రీనివాస్, పీఆర్ఏఈ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కనీస సౌకర్యాల కల్పనకు కృషి

జగదేవ్‌పూర్(గజ్వేల్): కొండపోచమ్మ ఆలయం వద్ద పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొండపోచమ్మ ఆలయం వద్ద పారిశుధ్య పనులు, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు, భక్తుల సౌకర్యాల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండపోచమ్మ వద్ద భక్తులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇదే విషయాన్ని మంత్రి హరీశ్‌రావు, అధికారుల దృష్టికి తీసుకపోతామని తెలిపారు. త్వరలోనే సమస్యలన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితరమేశ్, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

### 'దుబ్బాకలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం'

దుబ్బాక: రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ నాయకుడు చింధం రాజ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి టికెట్ ఇస్తే రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో భారీ మెజార్టీతో తప్పక విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నేతలు టికెట్ ఆశించడంలో తప్పు లేదన్నారు. అధిష్టానం ఎవరికీ టికెట్ ఇచ్చిన తన మద్దతు ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రావు, నాగరాజ్, సురేందర్, శ్రీకాంత్, తదితరులున్నారు.

### 'బెజ్జంకిని కరీంనగర్‌లో కలుపుతామనడం అవివేకం'



మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

బెజ్జంకి(సిద్దిపేట): సిద్దిపేట జిల్లాలో కలిపిన బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్‌లో చేరుస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ పేర్కొనడం అవివేకమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. బెజ్జంకిలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి నిధులు తేవడంలో విఫలమైన ఎంపీ ఈజీఎస్ నిధులు తెచ్చానని చెప్పుకోవడమేమిటన్నారు. బెజ్జంకి మండల అభివృద్ధికి ఇటీవల మంత్రి హరీశ్‌రావు 20కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు లక్ష్మణ్, తిరుపతి, సంజీవరెడ్డి, బొనగిరి శ్రీనివాస్, దీటి బాల్‌నర్సు, మోహన్, కిష్టయ్య, సంతోష్, సుదర్శన్, శివ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి



సిద్దిపేటకమాన్: శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, తదితరులు

సిద్దిపేటకమాన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 35వ వార్డులో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ భూంపల్లి శ్రీలతశ్రీహరితో కలిసి సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీలతశ్రీహరి, ఏఈ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

**అంధత్వ నివారణే లక్ష్యం**

గజ్వేల్: అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ×కంటి వెలుగు¤ కార్యక్రమాన్ని చేపడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, ఎంపీటీసీ అనురాధ, ఉపసర్పంచ్ ఆరోగ్యకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: గ్రామీణ ప్రజలకు అందరికీ కంటి చూపును ఇవ్వడానికే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిందని జెడ్పీ సీఈఓ రమేశ్ అన్నారు. సోమవారం మడద గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంను ఎంపీపీ లకావత్ మానసతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గీకురు రాజేశ్వరి, గంగం మధు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్వాలిటీ అధికారి రాకేశ్‌సింగ్ కోరారు. మండలంలోని వెంకట్రావుపేటలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ లీలాదేవి, ఎంపీటీసీ నర్సింలు, ఉపసర్పంచ్ గణేశ్, మండల వైద్యాధికారి రాధాకిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపాక(గజ్వేల్): అంధత్వ నివారణ కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని చేపట్టిందని డీపీఓ దేవకీదేవి అన్నారు. మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపును సోమవారం ఎంపీడీఓ రాంరెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాటెల్లి యాదవ్వ, ఆత్మ కమిటీ డివిజన్ డైరెక్టర్ మంతూరి రాములు, ఎంపీఈఓ వీరరాజు, నాయకులు రాజు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ గజ్జెల సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని లింగుపల్లిలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.



బయ్యారంలో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

కార్యక్రమంలో జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఎంపీడీఓ రాజిరెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా, సర్పంచ్ జోగ్యారి బాల్‌నర్సింహులు, సీహెచ్‌ఓ లింగమూర్తి, వైద్య సిబ్బంది రవీందర్, సుధీర్, మంజుల, ఆశ కార్యకర్తలు, అంగన్ వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి**



పాఠశాలను సందర్శిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మన ఊరు మన బడి' కార్యక్రమం విద్యారంగానికి పెద్దపీటగా నిలుస్తుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఓపెన్ జిమ్ మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమంతో విద్యారంగంలో మార్పు వస్తుందన్నారు. పాఠశాలకు కావాల్సిన అన్ని వనరులను సమకూర్చుకోవడానికి అవకాశం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి పాఠశాల పరిసరాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమగారి నాగిరెడ్డి, వెంకటేశ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం చేయాలి



బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టు కింద ముంపునకు గురవుతున్న గుడాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కమలాపూర్‌లో ఎంపీ బండి సంజయ్‌ను గిరిజనులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకున్నారు. ఈ సందర్భంగా చింతల్‌తండాకు చెందిన భూ నిర్వాసితుడు భూక్య రమేశ్‌నాయక్ మాట్లాడుతూ.. 2010వ సంవత్సరంలో ప్రాజెక్టు రీ–డిజైన్ కింద గిరిజన కుటుంబాలకు ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ, 18సంవత్సరాలు నిండి ప్రతీ మహిళలకు పరిహారం చెల్లించలేదన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. తమ ద్వారా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు రావాల్సిన న్యాయపరమైన పరిహారం వచ్చేలా కృషి చేయాలని కోరారు. అలాగే బహిరంగ మార్కెట్‌లో ఉన్న భూముల విలువలను పరిగణలో తీసుకునేలా చట్టంలో మార్పులు చేసేలా కృషి చేయాలని వేడుకున్నారు. దీనికి అతను సానుకూలంగా స్పందిస్తూ పరిహారం వచ్చేలా కృషి చేస్తానని భూ నిర్వాసితులకు భరోసాను కల్పించారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు భానోతు రత్యానాయక్, మాలోతు రవి, భూక్య రెడ్యా, హరి, మంజుల, కవిత తదితరులు ఉన్నారు.

# తరగతి గదుల్లోనే విద్యార్థుల భవిష్యత్

**దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి(దుబ్బాక): తరగతి గదుల్లోనే విద్యార్థుల భవిష్యత్ దాగి ఉందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మండల పరిధిలోని అల్వాల–చెప్యాల క్రాస్ రోడ్డులోని గురుకుల బాలుర ఉన్నత పాఠశాల/కళాశాలలో సోమవారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రపంచానికి చదువు నేర్పిన తక్షశిల, నలంద విశ్వ విద్యాలయాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. గొప్ప గొప్ప ఆచార్యులను అందించిన భారత దేశం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, ఆర్సీఓ నిర్మల, కో–ఆప్షన్ మెంబర్ ఎండీ.అహ్మద్, లింగుపల్లి, అల్వాల సర్పంచ్‌లు జోగ్యారి బాల్‌నర్సింహులు, ఎనగంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన కరెంట్ స్తంభం ఏర్పాటు



స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న విద్యుత్ అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

దుబ్బాక: ఆదివారం సాక్షిలో 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం' అనే శీర్షికతో ప్రచురితమైన.. కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఇటీవల గుర్తు తెలియని వాహనం కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో స్తంభం పెచ్చులూడి విరిగి ప్రమాదకరంగా మారింది. దీంతో సమస్యను సాక్షిలో ప్రచురించడంతో అధికారులు స్పందించి సోమవారం విరిగిన స్తంభాన్ని తొలగించి దాని స్థానంలో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

### పీఆర్టీయూ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న రవీందర్

గజ్వేల్: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గాల పీఆర్టీయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గజ్వేల్ మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, డిగ్రీ, జూనియర్, మైనార్టీ కళాశాలల్లో ఈ ప్రచారం సాగింది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయూ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు వేమారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల కోసం నిరంతరం పనిచేస్తుందని సంఘం పీఆర్టీయూ అని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జైపాల్‌రెడ్డి, యాదిరెడ్డి, శ్రీనివాస్, పీఆర్టీయూ మండలాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటపాటలతోనే చిన్నారుల్లో ఎదుగుదల



మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్

చిన్నకోడూరు(సిద్దిపేట): ఆటపాటలతోనే చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుందని సర్పంచ్ లింగారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గంగాపూర్‌లోని 1వ, 2వ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ డే నిర్వహించారు. ప్రీస్కూల్ ప్రాముఖ్యతను, ఆట, పాట, కథ, సృజనాత్మకత, సంభాషణ, మంచి అలవాట్లు, కండరాల అభివృద్ధి తదితర విషయాలపై తల్లిదండ్రులకు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎదిగే పిల్లలకు పోషకాహారంతో పాటు శారీరక, మానసిక శ్రమ అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు మంచి ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, తిరుమల, ఏఎన్ఎం శైలజ, ఆశవర్కర్ కవిత, చిన్నారుల తల్లదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్‌ను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పిట్ల పరశురాములు అన్నారు. సోమవారం చిన్నకోడూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పేద ప్రజలకు ఉచిత, మెరుగైన వైద్యం అందించేందుకు పీఎం మోదీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ పథకం ద్వారా రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా లభిస్తుందన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కరోనాతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మూడేళ్లుగా ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోందన్నారు. సమావేశంలో నాయకులు భూమేశ్‌గౌడ్, అక్కి సంతోష్, నాగరాజు, రాజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా ఉమామహేశ్వరస్వామి కల్యాణం



కల్యాణంలో ఎమ్మెల్సీ, నాయకులు

మర్కూక్(గజ్వేల్): బీఆర్ఎస్ హయాంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ ఉమామహేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. కల్యాణానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారికి సర్పంచ్ లక్ష్మీరాములు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పురాతన ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేందర్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే పన్నులు వసూలు చేయాలి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను వసూలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కోరారు. సోమవారం వైశ్యాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల పట్టణ ప్రజల భౌగోళిక, ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా పన్నులు పెంచాలని, ఇష్టారాజ్యాంగ మున్సిపల్ తీర్మానం చేసి పెంచే నిర్ణయం సబబు కాదన్నారు. ఇప్పటికే పేద, మధ్య తరగతి ప్రజలు ఇంటి పన్ను చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పాత పద్ధతిలో పన్ను వసూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మార్చి 6వ తేదీన స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ, అఖిల పక్షం, ఇంటి పన్ను బాధితుల సంఘం, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో జేఏసీ, అఖిల పక్షం నాయకులు ఆముదాల మల్లారెడ్డి, పుర్మ ఆగంరెడ్డి, అవుశర్ల యాదయ్య, అందె అశోక్, ఆది శ్రీనివాస్, అందె బీరయ్య, సనవాల ప్రసాద్, బద్దిపడగ నర్సింహారెడ్డి, బుట్టి సత్యనారాయణ, నీల శివకుమార్, ఉప్పల నాగరాజు, అయిత సంపత్, బండి సుదర్శన్, పిల్లి జాషువా, రాళ్లబండి భాస్కర్, వేణు, రంజిత్‌రెడ్డి, తిరుపతి, సత్యనారాయణ, రాజిరెడ్డి, భవణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాను రద్దు చేయాలి

మద్దూరు(హుస్నాబాద్): స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి చెందిన భూమిని ఇతరులు అక్రమంగా కొనుగోలు చేసి పట్టా మార్పిడి చేసుకున్న దానిని రద్దు చేయాలని కోరుతూ దూళ్మిట్ట మండలంలోని భైరాన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు స్వాతంత్ర్య సమరయోధులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమరయోధులు చంద్రారెడ్డి, ఓజమ్మ, కొమురయ్యలు మాట్లాడుతూ.. భైరాన్‌పల్లిలో సర్వే నంబర్ 167/బీ10/ఏలో పదేళ్ల క్రితం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో 8గుంటల భూమిని కొనుగోలు చేసి సమరయోధుల సంఘ అధ్యక్షుడైన ఇమ్మడి ఆగంరెడ్డి పేరుతో పాస్‌పుస్తకం పొందినట్లు తెలిపారు. ఇటీవల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇమ్మడి లక్ష్మారెడ్డి సంఘం పేరుతో ఉన్న భూమిని తమను విచారించకుండా అధ్యక్షుడి ప్రలోభాలకు గురిచేసి రహస్యంగా తన భార్యపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. 8 గుంటల సంఘ సభ్యుల భూమి పాస్‌పుస్తకం రద్దు చేసి తమ భూమిని తమకు ఇప్పించాలని వారు వినతిలో కోరారు. వారి వెంట మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, నాయకులు ఉన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న రమేశ్‌యాదవ్

ములుగు(గజ్వేల్): వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి కార్యకర్తలు పని చేయాలని ములుగు మండల బీజేపీ అధ్యక్షుడు పల్లె రమేశ్‌యాదవ్ అన్నారు. మండలంలోని బహిలంపూర్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాగోస–బీజేపీ భరోసా, శక్తి కేంద్ర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పీఎం మోదీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గురువారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గజ్వేల్ నియోజకవర్గ కో–కన్వీనర్ మహేశ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల, ఓబీసీ మండల అధక్షుడు స్వామి, నాయకులు కనుకయ్య, వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్రంలో దొరల పాలనను తరిమికొట్టేందుకు ప్రతి బీజేపీ కార్యకర్త సంసిద్ధం కావాలని ఓబీసీ రాష్ట్ర మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుత మల్లేశంయాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగొని సురేశ్‌గౌడ్, జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోట్ల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు యామా శ్రీకాంత్ పాల్గొన్నారు.

**కేంద్ర పథకాలపై ప్రచారం చేయాలి**

మిరుదొడ్డి(దుబ్బాక): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మల్లుపల్లిలో సోమవారం నిర్వహించిన ప్రజా గోస– బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి బీజేపీని బలోపేతం చేసేలా కార్యకర్తలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్కుల దేవరాజు, మండల కార్యదర్శి అమర్, కనకరాజు పాల్గొన్నారు. అనంతరం మల్లుపల్లిలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

## సంక్షిప్త వార్తలు

**◆ విచారణ జరిపించిన తర్వాతే అర్హత పత్రాలు ఇవ్వాలి**

హుస్నాబాద్: డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయించిన లబ్ధిదారులపై విచారణ జరిపించిన తర్వాతే అర్హత పత్రాలు ఇవ్వాలని లబ్ధిదారులతో కలిసి భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి సోమవారం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల కుటుంబసభ్యుల ఆధార్ కార్డులను పరిశీలించి గతంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందారా ఆస్తులు ఉన్నాయో లేదో విచారణ జరిపించాలని డిమాండ్ చేశాడు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొనగిరి రవి, బొజ్జ లావణ్య తదితరులు ఉన్నారు.

**◆ పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.26లక్షలు**

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగియడంతో సోమవారం ఆదాయ వ్యయాలను లెక్కించారు. ఉత్సవాల సందర్భంగా వివిధ రూపంలో రూ.26,23,966ల ఆదాయం వచ్చింది. జాతర నిర్వహణ వ్యయం రూ.7,04,750లు వచ్చినట్లు ఈఓ విశ్వనాథశర్మ తెలిపారు.

**◆ 26న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ**

సిద్దిపేటజోన్: ఈనెల 26న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు నగేశ్ అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో విగ్రహావిష్కరణ సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు ప్రభాకర్, తిరుపతి, రాయుడు, యాదగిరి, మహేశ్, బాలయ్య, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**◆ మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు**

కొండపాక(గజ్వేల్): మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై పుష్పరాజ్ హెచ్చరించారు. మండల కేంద్రమైన కుకునూరుపల్లిలో ఆటో, ద్విచక్ర, మోటార్ సైకిల్ వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. కార్యక్రమంలో వాహనదారులు పాల్గొన్నారు.

**◆ ఆర్థికసాయం**

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన అలకుంట కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి దహన సంస్కారాలకు ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, సర్పంచ్ బద్దిపడిగె లలితకృష్ణారెడ్డిలు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల ఎల్లయ్య, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరం సత్యనారాయణ, వార్డు సభ్యులు ముస్త్యాల శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటి యాదగిరి పాల్గొన్నారు.

**◆ సీఐకి సన్మానం**

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డిని సోమవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, మహిళా అధ్యక్షురాలు మానస, నాయకులు కిష్టయ్య, కొండయ్య, తిరుపతి, సిద్ధిరాములు తదితరులు ఉన్నారు.

**◆ మిత్రుడి కుటుంబానికి చేయూత**

దుబ్బాకటౌన్: అనారోగ్యంతో మృతి చెందిన దుబ్బాక మున్సిపల్ పరధిలోని ధర్మాజీపేటకు చెందిన బొంబోతుల శ్రీనివాస్ కుటుంబానికి సోమవారం 1990–91 తనతో పదోతరగతి చదువుకున్న స్నేహితులు రూ.25 వేల ఆర్థికసాయం అందించారు.

**◆ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**

మద్దూరు(హుస్నాబాద్): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. సోమవారం దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు రూ.10వేల విలువ గల క్రీడా వస్తువులను ఆయన విద్యార్థులకు అందజేశారు.